ప్రతి అక్షరం ప్రజాహితం

Title code: AP TEL16425.

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం బుధవారం 01-5-2024 సంపుటి :1 సంచిక :245 పేజీలు : 4 వెల : 5-00

## డీల్ కుదిరినా. కుదరక పోయినా రఫాపై దండయాత్రే: నెతన్యాహు


2లో

## బిజెపి అధికారంలోకి వస్తే.. రాజ్యాంగాన్ని ముక్కలు చేస్తుంది


2లో



## కాంగ్రెస్ ను ఎవరూ కాపాడలేరు

ఖాండ్వా: ఏప్రిల్ 30 ఆంధ్రప్రగతి
కాంగ్రెస్‌ను 'మునిగిపోతున్న నౌక' తో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పోల్చారు. నౌకకు అడుగున చిల్లు పడిందని, అది మునిగిపోకుండా ప్రపంచంలోని ఏ శక్తీ కాపాడలేదని జోస్యం చెప్పారు.మధ్యప్రదేశ్ లోని ఖాండ్వా, బద్వానీ జిల్లాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మహాత్మా గాంధీ ఆరోజే చెప్పారు..గాంధీ కుటుంబంపై రాజ్‌నాథ్ సింగ్ విమర్శలు గుప్పిస్తూ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ప్రజాస్వామ్యం ఏర్పడినందున కాంగ్రెస్‌ను రద్దు చేయాలని మహాత్మాగాంధీ చెప్పారని,
అయితే ఆయన అభ్యర్థనను కాంగ్రెస్ పెడచెవిన పెట్టిందని అన్నారు. మహాత్మాగాంధీ ఏదైతే చెప్పారో దానిని పరిపూర్ణం చేసేందుకు దేశ ప్రజలు ఇప్పుడు స్థిరనిశ్చయంతో ఉన్నారని, కచ్చితంగా దేశంలో కాంగ్రెస్ అనేది లేకుండా చేస్తారని అన్నారు.'ప్రేమ దుకాణం'లో నకిలీ వీడియోల అమ్మకం.. కాంగ్రెస్‌పై మోదీ వ్యంగ్యాస్త్రాలు

- మిగతా 2లో పేజిలో

# ఏపీలో కూటమిఉమ్మడి మ్యానిఫెస్టో విడుదల

- యువతకు 20 లక్షల ఉద్యోగాలు
- నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి
- స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000
- ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం
- ప్రతి మహిళకి నెలకు రూ.1500 (19 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వరకు)
- ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



## కత్తితో విచక్షణా రహిత దాడి..

### ఉలిక్కిపడిన లండన్



లండన్:ఆంధ్రప్రగతి బ్రిటన్‌లో కత్తి దాడి కలకలం సృష్టించింది. తూర్పు లండ న్‌లో హైనాల్ట్ ప్రాంతంలో పలువురు కత్తిపోట్లకు గురయ్యారని స్థానిక పోలీసులు వెల్లడించారు.ఈ క్రమంలో ఆయుధం పట్టుకొని తిరుగుతున్న ఓ వ్యక్తి దృశ్యాలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. ఆ దుండగుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.ఈ రోజు (మంగళవారం) ఉదయం వాహనంతో పాటు ఓ ఇంట్లోకి దూసుకొచ్చిన వ్యక్తి, కత్తితో దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. అతడి దాడిలో ఇద్దరు పోలీసులు కూడా గాయపడినట్లు చెప్పారు. ఇందులో ఉగ్రకోణం ఉండకపోవచ్చని ప్రాథమికంగా వెల్లడించారు. ఈ ఘటనతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. దీనిపై బ్రిటన్ హోం మంత్రి జేమ్స్ క్లెవర్లీ స్పందించారు. ఈ ఘటన గురించి ఉన్నతాధికారుల నుంచి ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకుంటున్నట్లు చెప్పారు. దీనిపై ఎలాంటి ఊహాగానాలు వ్యాప్తి చేయొద్దని, దాడి దృశ్యాలను షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. అతని వయసు 36 సంవత్సరాలని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు.

## ఇండియా కూటమిలో కేసీఆర్‌ను చేర్చుకునేది లేదని



హైదరాబాద్: ఆంధ్రప్రగతి
ఇండియా కూటమిలో కేసీఆర్‌ను చేర్చుకునేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. చేవెళ్ల లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం రాత్రి బడంగ్‌పేటలో నిర్వహించిన రోడ్ షోలో సీఎం ప్రసంగించారు.భారాస హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టినా తట్టుకుని నిలబడి ఇందిరమ్మ రాజ్యం తెచ్చారని కొనియాడారు. భారాస కారు కారా?నాకు పోయింది.. ఇక తిరిగి రాదు తూకానికి వేయాల్సిందేనని ఎద్దేవా చేశారు. డిసెంబరులో జరిగిన సెమీఫైనల్స్‌లో భారాసను ఓడించి ఫైనల్స్‌కు వచ్చామని, ఫైనల్స్‌లో భాజపాను ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

'కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే.. 12 ఎంపీ సీట్లు గెలిస్తే నామా నాగేశ్వరరావు కేంద్ర మంత్రి అవుతారని కేసీఆర్ చెబుతున్నారు. ఎవరి చెవిలో పువ్వు పెడతారు? ఇండియా కూటమి నేతలు.. కారును దగ్గరకు కూడా రానీయరు. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలిచి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయబోతున్నాం. భాజపాతో కేసీఆర్ చీకటి ఒప్పందం చేసుకున్నారు. కేసీఆర్ ఏం చేశారో చెప్పకుండా.. మనం ఏం చేయట్లేదని అంటున్నారు. కేసీఆర్ జీవితంలో పదవి అనేది ఇక లేదు. సబితా ఇంద్రారెడ్డి ఉదయం కారు గుర్తు అంటున్నారు.. సాయంత్రం కమలం గుర్తు అంటున్నారు.

హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను ప్రధాని మోదీ రద్దు చేస్తే.. వద్దని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఎందుకు చెప్పలేదు?" అని రేవంత్ ప్రశ్నించారు.



## వివేకానందరెడ్డి హత్య ఆధారాలను చెరిపేసిన ఎంపీ అవినాష్‌రెడ్డి..

పులివెందులఆంధ్రప్రగతి: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య తర్వాత ఆధారాలను చెరిపేసిన ఎంపీ అవినాష్‌రెడ్డి.. జగన్‌కు ఫోన్ చేసి ఏం మాట్లా డారని వైఎస్ సునీత ప్రశ్నించారు. పులివెందులలో నిర్వహించిన మీడియా సమావే శంలో ఆమె మాట్లాడారు. ఈ కేసుకు సంబంధిం చి ఆడియో రికార్డింగ్‌ను సీబీఐ కోర్టులో సమర్పిం చిందన్నారు. " హత్య జరిగిన రోజు.. ఉదయం 5 గంటల సమయంలో జగన్ ఇంట్లో భేటీ జరిగింది. 5.30 గంటల సమయంలో భారతి పిలుస్తున్నారని జగన్ సహాయకుడు చెప్పారు.
భారతి వద్దకు వెళ్లి వచ్చాక చిన్నాన్న చనిపోయినట్లు జగన్ చెప్పారు. అవినాష్‌రెడ్డికి అదే రోజు ఉదయం 6.26 గంట లకు ఫోన్ వచ్చింది. 6.27కి అవినాష్ వివేకా ఇంటి ప్రాంగ ణంలో ఉన్నారు. ఆయన
ఇంటికి వచ్చినప్పుడు 10-15 మంది అక్కడ ఉన్నారు. కానీ, తాను వచ్చేసరికి 50-100 మంది ఉన్నట్లు అవినాష్ పోలీసులకు

# హెూం ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి.

**-మైక్రో అబ్జర్వర్లను ఆదేశించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 30:
సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో వృద్ధులకు, దివ్యాంగులకు కల్పించిన హెూం ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్, డా. కె. శ్రీనివాసులు మైక్రో అబ్జర్వర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో హెూమ్ ఓటింగ్ ప్రక్రియపై మైక్రో అబ్సర్వతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో సుమారు 15,509 విభిన్న ప్రతిభావంతులు, 5 వేల మంది 85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లు ఉన్నారని... ఇంటి వద్దనే ఓటు వేసే హక్కును ఎన్నికల కమిషన్ కల్పించిన నేపథ్యంలో హెూం ఓటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తిచేసేందుకు 45 మంది మైక్రో అబ్జర్వర్లను నియోజకవర్గాలకు కేటాయించామన్నారు. హెూం ఓటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఓటింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని పలు సూచనలు జారీ చేశారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్రకుమార్, సూక్ష్మ పరిశీలకులు పాల్గొన్నారు.

## ప్రజలకు మంచి చేసిన యువనాయకుడు శిల్పా రవి రెడ్డిని గెలిపించండి.

**- మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సతీమణి రమాదేవి**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 30:నంద్యాల నియోజకవర్గ ప్రజలు మంచి చేసిన యువనాయకుడు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సతీమణి రమాదేవి కోరారు. మంగళవారం నంద్యాల మండలం గుంతనాల గ్రామంలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున హారతులతో పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి వైఎస్సార్సీపీ అభివృద్ధి, సంక్షేమ కరపత్రాలను అందజేశారు.
ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ...వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో నంద్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి తాను అధికారం చేపట్టిన కాలంలో పేద ప్రజల సమస్యలను తెలుసుకొనేందుకు, అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయో తెలుసుకొని స్థానిక సమస్యలను పరిష్కరించారని తెలిపారు. అలాగే కేవలం 3 సంవత్సరాల కాలంలో నంద్యాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేశారని, భవిషత్తులో మరింత అభివృద్ధి సాధించేందుకు మరో అవకాశాన్ని ఇవ్వాలని, ఆశీర్వదించాలని కోరారు. మేనెల 13వ తేది జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయలేని, విశ్వసనీయత లేని చంద్రబాబును నమ్మకండి.

-నాగిని రవి సింగారెడ్డి



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 30:2014 ఎన్నికలలో టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టో అమలు చేయలేని విశ్వసనీయత లేని చంద్రబాబు నాయుడును ప్రజలు నమ్మవద్దని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం సాయంత్రం నంద్యాల పట్టణంలోని ఆరవ వార్డులో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ పురందర కుమార్, మా జీ కౌన్సిలర్ భీమనపల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి మరియు నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాల గురించి వివరిస్తూ ఎన్నికల కరపత్రాలను ప్రజలకు అందజేసి ఓటు వేసి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు సురేందర్, రవి,రమీజా,నాగేష్, చంద్ర,నారాయణ మరియమ్మ,అలీ,ఆరిఫ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 10వ వార్డు ఎంఐఎంకు చెందిన 150 కుటుంబాలు వైసీపీకి మద్దతు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 30:నంద్యాల పట్టణం 10వ వార్డుకు ఎంఐఎంకు చెందిన 150 కుటుంబాలు వైసీపీ కౌన్సిలర్ అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష ఆధ్వర్యంలో వైసీపీకి మద్దతు తెలియజేయడం జరిగింది. వీరందరికి సాదర స్వాగతం పలికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. వైఎస్సార్సీపీ విజయానికి కృషిచేసేందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు వైసీపీ కౌన్సిలర్ తమీమ్, కోఆప్షన్ సభ్యులు సలాం, అమీన్ బాయ్, అమీర్, మగ్బుల్, పాంషావలి, మన్సూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ...నంద్యాల ఓల్డ్ టౌన్ ప్రాంతం 10 వార్డుకు చెందిన ఎంఐఎం పార్టీకి చెందిన 150 కుటుంబాలు ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ ఆదేశానుసారంగా వైఎస్సార్సీపీకి మద్దతు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మనందరెడ్డి విజయానికి కృ షిచేయాలని కోరారు. నేడు మద్దతు తెలియజేసిన వారందరికి శిల్పా కుటుంబం సాదరంగా స్వాగతం పలుకుతుందని తెలిపారు. మద్దతు తెలిపినా వారు ఎంఎస్ నూర్ బాష మరియు వారికి చెందిన ఎంఐఎం కార్యకర్తలు నిస్సార్, నిజాం, రఫీ, రషీద్, ఖాజాపీర్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల ఓటర్ల స్లిప్పుల పంపిణీని వేగవంతం చేయండి.

**-జాయింట్ కలెక్టర్, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాహుల్ కుమార్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 30:పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఓటర్ స్లిప్పుల పంపిణీని వేగవం తం చేయాలని జాయి ంట్ కలెక్టర్, నంద్యాల అసెంబ్లీ నియో జకవర్గ రిటర్నింగ్ అధికారి టి. రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీ 162, 163,164 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్ స్లిప్ లు పంపిణీ చేస్తున్న కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఇంటింటికి ఓటర్ స్లిప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. స్లిప్‌ల పంపిణీలో అలసత్వం లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఓటు హక్కును ప్రతి ఓటర్ సద్వినియోగం చేసుకొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని జెసి వివరించారు.

# వైసీపీ నుంచి కూటమిలో చేరిన వైసిపి నాయకులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 30: నంద్యాల పట్టణంలోని 4 వ వార్డుకు చెందిన మాధవరావు , షేగు నాగేశ్వరరావు , దుర్గ , మధు కిరణ్ , ప్రణీత్ , సాయి , ఎల్ వి జి ప్రసాద్ , శ్రీనివాసు , రంగ సాయి లతోపాటు దాదాపు 300 కుంటుభాలు వైసిపి పార్టీని వీడి టిడిపి , జనసేన పార్టీలలో(కూటమి లో) టిడిపి జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్, శ్రావణ్, పబ్బతి రవి ఆధ్వర్యంలో, టిడిపి ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి, టిడిపి జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ సమక్షంలో టిడిపి ,జనసేన పార్టీలోకి చేరారని .వారికి టిడిపి , జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ టిడిపి , జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి కూటమిలో చేరామని చేరిన కుంటుంభికులు తెలిపారు. అలాగే ఉమ్మడి కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని, నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరి, పోటీ చేస్తున్నారని వారిని అత్యధిక మెజార్టీతో ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తాతి రెడ్డి తులసి రెడ్డి , నంద్యాల టిడిపి అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ , టిడిపి సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి , ఇస్మాయిల్ , సందీప్ ,నాగేష్, సురేష్ చౌదరి, నూకల శ్రావణ్, కేదార్, షబ్బీర్, అశోక్ చంటి, సుమన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శిరివెళ్ల మండల కేంద్రంలో భూమా కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు చేరిక.



ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ఏప్రిల్ 30:శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మొహమ్మద్ వసీం,ఉల్లిగురప్ప. భూమా కిషోర్ రెడ్డికి. ఘన స్వాగతం పలికారు. శిరివెళ్ల మండల కేంద్రంలో టిడిపి నుండి ప్రజలు రోజురోజు పార్టీని వీడి వైయస్సార్సీపీలోకి చేరడం జరుగుతుంది. అదే తరుణంలో నాగమ్మ. నాగమణి. రసూల్ బి. హుస్సేన్ బీ. వెంకటేశ్వర్లు. మా భాష. హుస్సేన్ భాష. బాబు. జమాల్. అక్బర్.. నాగరాజు. వెంకటేశ్వర్లు.వెంకటమ్మ.. 20 కుటుంబాలు టిడిపి నుండి వైసీపీలోకి వచ్చిన వాళ్లకి ఈరోజు భూమా కిషోర్ రెడ్డి సమక్షంలో వైయస్సార్సిపి పార్టీలో చేరడం జరిగింది వారికి వైయస్సార్ పి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందన్నారు.

# నంద్యాల నియోజకవర్గంలో కనుమరుగవుతున్న వైసిపి

**-నంద్యాల ఎమ్మెల్యేగా ఫరూక్ విజయం సాధించడం ఖాయం.**
**-ఒంటెలగల , చింతకుంట్ల ప్రజాగళం సభలో ప్రసంగించిన ఎన్ఎండి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి గోస్పాడు రూరల్ ఏప్రిల్ 30:
అన్నదాతకు ఎల్లప్పుడూ టిడిపి నే అండగా ఉంటుందని నంద్యాల నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఒంటెలగల గ్రామ టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి, వీరారెడ్డి , మల్లికార్జున, సుధాకర్ మరియు చింతకుంట్ల గ్రామ టిడిపి నాయకులు బ్రహ్మానందరెడ్డి , పరమేశ్వర్ రెడ్డి , శివ కేశవరెడ్డి , ఈశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి , బీమా శంకర్ రెడ్డి , కామేశ్వర్ రెడ్డి ,
గుడిపాటి శ్రీను , యామ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఎన్ఎండి ఫరూక్ గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరి వెంట రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి గారు ఉన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఆయా గ్రామాల ప్రజలు ఫరూక్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామాల్లో పర్యటించి టీడీపీ ఎన్నికల మ్యానిఫెస్టో ని ప్రజలకు తెలియచేసారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు పూర్తిస్థాయిలో మేలు జరిగిందని తదుపరి వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు పట్టించుకున్న నాధుడేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనే పరిస్థితిలో ప్రభుత్వం లేదని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం లో ఉన్నప్పుడు రైతులకు మద్దతు ధర లభించిందని నేడు పంటలు అమ్ముకునే పరిస్థితే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో రైతులకు పూర్తిగా అన్యాయం జరిగిందని మరో నెల రోజుల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు ఆధైర్య పడవద్దని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతాంగ సమస్యలపై దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతుందన్నారు. వచ్చే నెల 13న జరుగనున్న ఎన్నికల్లో నంద్యాల ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ గారిని, నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి గారికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజల్ని కోరారు . ఒంటెలగల గ్రామ వైసీపీ నాయకులు మల్లికార్జున , వేణు , సి మాధవ , అప్పపోగు సురేంద్ర , అప్పు పోగు నాగేశ్వరరావు ,
నీలి కిరణ్ , ప్రతాప్ , రాజా , దేవరాజు , సుబ్బరాయుడు లతోపాటు 50 మంది వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో లో ఉన్న పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయని గ్రహించి ఈరోజు వైసీపీని వీడి మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు....
అనంతరం ఒంటెలగల గ్రామంలో ప్రమాదవశాత్తు బైక్ పైనుంచి కిందపడి చికిత్స తీసుకుంటున్న రవీంద్రబాబు , రాజులను పరామర్శించడం జరిగింది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY VARADALA MAHESH PRINTED AT DHARSHINI PRINTERS Door NO 17-2-1/1, D.M. PALLI,WARD 32 VILLAGE, BAPATLA WEST U VILLAGE, BAPATLA MANDAL BAPATLA 522101 GUNTUR DISTRICT ANDHRA PRADESH PUBLISHED AT Door NO 17-2-1/1, DAGGUMALLI VARI PALEM, BAPATLA POST and MANDAL, GUNTUR DISTRICT 522101. ANDHRA PRADESH EDITOR VARADALA MAHESH RNI Reg No APTEL/2022/85794 CELL 9966829276 Mail ID vignanavilekari@gmail.com